APTEL/2015/65279

Postal Reg.No. MPM/L22/VNEWS/22-24

# V న్యూస్

మన ఊరు - మన వార్తలు

తెలుగు దినపత్రిక

e-mail : vnewsmachilipatnam@gmail.com
e-mail : vnewsindia@gmail.com

సంపుటి :9 సంచిక : 218 మచిలీపట్నం, విజయవాడ, కాకినాడ, గుంటూరు, ఖమ్మం, వైఎస్ఆర్ కడప, ఒంగోలు, పొట్టి శ్రీరాములు నెల్లూరు 13-01-2023 శుక్రవారం పేజీలు :4 వెల : రూ.3/-







# యావత్ ప్రపంచం సంక్షోభంలోనే ఉంది : మోదీ



**దిల్లీ :** ప్రపంచం మొత్తం సంక్షోభంలో ఉందని.. ఈ అస్థిరత ఎంతకాలం ఉంటుందనే విషయం అంచనా వేయడం కష్టమేనని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పేర్కొన్నారు. ఆహారం, ఇంధనం, ఎరువుల ధరలు పెరగడంతోపాటు కొవిడ్ కారణంగా ఆర్థిక వ్యవస్థలపై పడిన ప్రభావం ఇంకా కొనసాగుతోందన్నారు. వాతావరణ మార్పుల కారణంగా సంభవిస్తున్న ప్రకృతి వైపరీత్యాలపైనా ప్రధాని మోదీ ఆందోళన వ్యక్తం చేశారు. 'వాయిస్ ఆఫ్ ది గ్లోబల్ సౌత్ సమ్మిట్'ను వర్చువల్‌గా ప్రారంభించిన ఆయన.. 21వ శతాబ్దంలో ప్రపంచ వృద్ధి ఈ దేశాల నుంచే జరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

'కొత్త శక్తి, సరికొత్త ఆశలతో ఆరంభమైన ఈ నూతన సంవత్సరంలో మనం సమావేశమవుతున్నాం. యుద్ధం, సంఘర్షణ, ఉగ్రవాదం, భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలను చూసిన ఓ ఇబ్బందికరమైన సంవత్సరాన్ని దాటి వచ్చాం. ఆహారం, ఇంధనం, ఎరువుల ధరలు పెరగడం, కొవిడ్ కారణంగా ఆర్థిక వ్యవస్థలపై పడిన ప్రభావం కొనసాగుతూనే ఉంది. వీటన్నింటినీ చూస్తుంటే ప్రపంచం సంక్షోభ స్థితిలో ఉన్నట్లు స్పష్టంగా తెలుస్తోంది. ఈ అస్థిరత ఎంతకాలం ఉంటుందో అంచనా వేయడం కష్టం' అని గ్లోబల్ సౌత్ సదస్సు సభ్యదేశాల ప్రతినిధులనుద్దేశిస్తూ ప్రధాని మోదీ పేర్కొన్నారు. ఇటువంటి సమయంలో సవాళ్లను ఎదుర్కొంటూ ఆర్థిక వ్యవస్థలను గాడిలోకి తెచ్చే తేలికైన, సుస్థిర పరిష్కారాలను తక్షణమే గుర్తించాల్సిన అవసరం ఉందన్నారు.

'అంతర్జాతీయంగా ఎదురయ్యే సవాళ్లు మాత్రం ఈ దేశాలు సృష్టించినవి కావు. కానీ, వాటి ప్రభావం మనపైనే ఎక్కువ. అటువంటి పరిస్థితులు, వ్యవస్థలపై ఆధారపడే వలయం నుంచి బయటపడాల్సిన అవసరం ఉంది. మూడోవంతు జనాభా మన దేశాల్లోనే నివసిస్తోంది. మనందరి స్వరం ఒకేవిధంగా ఉండాలి. తద్వారా దశాబ్దాల నాటి పద్ధతుల్లో మార్పులు వస్తాయి. అభివృద్ధి చెందుతోన్న క్రమాన్ని మార్చేందుకు మనం ప్రయత్నించాలి. 21వ శతాబ్దంలో ప్రపంచ వృద్ధి దక్షిణాది దేశాల నుంచే వస్తుంది' అని ప్రధాని మోదీ ఉద్ఘాటించారు. ఆసియా, ఆఫ్రికా, దక్షిణ అమెరికాకు చెందిన దేశాలు 'గ్లోబల్ సౌత్ కూటమి'లో సభ్యదేశాలుగా ఉన్న విషయం తెలిసిందే. సాధారణంగా అభివృద్ధి చెందుతున్న, అల్పాదాయ, ఆర్థికంగా,సాంకేతికంగా వెనుకబడిన దేశాలను గ్లోబల్ సౌత్‌గా అభివర్ణిస్తారు.

# జీవో నెం.1 ఈనెల 23వరకు సస్పెండ్ చేసిన హైకోర్టు

**అమరావతి :** రహదారులపై బహిరంగ సభలు, సమావేశాలహొనిర్వహణకు అనుమతులు లేవంటూ రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన జీవో నంబరు 1ని ఈ నెల 23 వరకు సస్పెండ్ చేస్తూ హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. జీవో నెం.1ని రద్దు చేయాలని కోరుతూ సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ దాఖలు చేసిన పిటిషన్‌పై గురువారం హైకోర్టులో విచారణ జరిగింది. ప్రతి పక్షాల గొంతు నొక్కేందుకు ప్రభుత్వం కుట్ర పూరితంగా జీవో జారీ చేసిందని పిటిషన్‌లో పేర్కొన్నారు. 75 ఏళ్ల స్వతంత్ర భారత దేశ చరిత్రలో ఇలాంటి జీవో ఎప్పుడైనా వచ్చిందా? స్వాతంత్ర్యానికి ముందైనా ఇలాంటి జీవో ఉందా? అని హైకోర్టు ప్రశ్నించింది. బ్రిటీష్ వాళ్లు ఈ చట్టం ఉపయోగిస్తే స్వాతంత్ర్య పోరాటం జరిగేదా? మనం ఏ రోజుల్లో ఉన్నామో అర్థం కావట్లేదు అని ధర్మాసనం వ్యాఖ్యానించింది. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత కూడా ఎప్పుడూ ఇలాంటి జీవో రాలేదని పిటిషనర్ తరఫు న్యాయవాది తెలిపారు. సుప్రీంకోర్టు గత తీర్పులను కోర్టు ముందు ఉంచారు. ప్రభుత్వం జారీ చేసిన జీవో నిబంధనలకు విరుద్ధంగా ఉందని అభిప్రాయపడిన డివిజన్ బెంచ్ .. కౌంటరు దాఖలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వానికి నోటీసులు జారీ చేసింది. తదుపరి విచారణ ఈనెల 20కి వాయిదా వేసింది. జీవో నంబరు 1ని రద్దు చేయాలని కోరుతూ రాష్ట్ర వ్యాప్తంగా ప్రతిపక్షాలు ఆందోళన చేస్తున్న విషయం తెలిసిందే.

**ఇప్పటికైనా ప్రభుత్వం బుద్ధి తెచ్చుకోవాలి: రామకృష్ణ**

జీవో నంబరు1 పై ఏపీ హైకోర్టు ఇచ్చిన తీర్పు హర్షణీయమని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ అన్నారు. "బ్రిటీష్ చట్టం 1861 ఆధారంగా ఇచ్చిన జీవో నంబరు 1.. ప్రతి పక్ష పార్టీల హక్కులను కాలరాసే విధంగా ఉంది. జగన్ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి .. అధికార పార్టీకి అనుకూలంగా ప్రభుత్వ యంత్రాంగం వ్యవహరిస్తోంది. రాజమహేంద్రవరం సీఎం పర్యటన సందర్భంగా రోడ్లు బ్లాక్ చేశారు. జీవో నంబరు 1 వచ్చిన తర్వాత నందిగామలో, విజయనగరంలో వైకాపా నేతలు రోడ్ షోలో, ర్యాలీలు నిర్వహించారు. వైకాపాకు ఒక రూలు... ప్రతి పక్షపార్టీలకు ఒక రూలు అమలు చేస్తున్నారు. ప్రతిపక్ష పార్టీలను అణచివేసేందుకు ఇచ్చిన జీవో నంబరు 1ని హైకోర్టు సస్పెండ్ చేసింది. ఇది శుభ పరిణామం. కనీసం ఇప్పటికైనా జగన్ ప్రభుత్వం విజ్ఞత ప్రదర్శించాలి. జీవోను బేషరుతగా ఉప సంహరించుకోవాలి. భారత దేశంలో ఏ రాష్ట్రంలో కూడా ఇలాంటి జీవోలు తీసుకురాలేదు. ఇప్పటికైనా సరే ప్రభుత్వం బుద్ధి తెచ్చుకుని.. విజ్ఞత ప్రదర్శించి జీవోను ఉప సంహరించుకోవాలి" అని రామకృష్ణ డిమాండ్ చేశారు.




























# దయనీయంగా దాయాది

చపాతీ ఇరవై, తందూరీ రోటీ పాతిక రూపాయలు. కిలో గోదుమ పిండి నూట పాతిక. బేకరీలో బ్రెడ్ సైతం సైజును బట్టి రూ. 70 నుంచి 200. పాడి సమృద్ధిగా ఉండే శీతకాలమైనా సరే రెండున్నర నెలల క్రితమే లీటర్ పాలు రూ. 118 నుంచి రూ. 200 అయింది. గోదుమలు ప్రధాన ఆహారమైన దేశంలో పది కిలోల బస్తా 1500 పలుకుతోంది. మార్కెట్లో గోదుమ పిండి ఖాళీ అయ్యేసరికి, బారులు తీరిన జనం... తిండి కోసం అల్లాడుతూ ఆహార గింజలకై కొట్టుకుంటున్న పరిస్థితులు... ఆర్మీ గార్డుల రక్షణలో గోదుమ ట్రక్కులు పంపాల్సిన అవస్థలు... బలూచిస్తాన్, సింద్ ప్రావిన్స్‌లలో తొక్కిసలాటలు.

ఇవీ అక్కడి దృశ్యాలు. రాత్రి 8.30 గంటలకే మార్కెట్లు మూసేయాలి. రాత్రి పదికి కల్యాణ మండపాలు కట్టేయాలి. ఆఫీసులో కరెంట్ వినియోగం కనీసం 30 శాతం తగ్గించాలి. తేయాకు దిగమతి చేసుకొనేందుకు విదేశీ మారకం తగినంత లేనందున రోజూ తాగే టీ పైనా రెండు కప్పుల రేషన్. ఇదీ పాకిస్తాన్‌లో ప్రభుత్వ ఆదేశాలు. పాలకుల విధాన వైఫల్యం, ప్రకృతి ప్రకోపం కలసి కొద్దినెలలుగా కనివిని ఎరుగని ఆర్థిక, ఆహార సంక్షోభంలోకి దాయాదిదేశాన్ని నెట్టేశాయి.హో

పాకిస్తాన్‌లో ప్రస్తుత పరిస్థితికి ఇవన్నీ మచ్చుతునకలు. గత జూన్ నుంచి సగటున 31 శాతం ఆహార ద్రవ్యోల్బణంతో అల్లాడుతున్న దేశంలో ఆర్థికవ్యవస్థ సైతం సంక్షోభంలో ఉంది. ఎనిమి దేళ్ళలో ఎన్నడూ లేనట్టు విదేశీమారక ద్రవ్య నిల్వలు 450 కోట్ల అమెరికన్ డాలర్లకు పడిపోయాయి. ఈ ఏడాది తొలి త్రైమాసికంలోనే ఏకంగా 800 కోట్ల డాలర్లకు పైగా అప్పులు తీర్చాలి. అంటే, రాను రానూ నిల్వలు మరింత క్షీణిస్తాయి.

సరిగ్గా అయిదేళ్ళ క్రితం డాలర్ విలువ 110 రూపాయలున్న పాక్‌లో ఇప్పుడది రెట్టింపై, 228 చిల్లరకు చేరింది. తగ్గుతున్న ద్రవ్య నిల్వలు, బలహీనపడుతున్న రూపాయి, దెబ్బతింటున్న స్థూల ఆర్థిక అంశాలు... ఇలా అనేకం మన పొరుగు దేశాన్ని అడకత్తెరలో పెట్టాయి. కఠిన నిర్ణయాలు తీసుకోకుంటే సామాజిక, ఆరోగ్య రంగాల్లో సంక్షోభాలు అనివార్యం.

నిజానికి, గత ఏడాది 2.7 కోట్ల టన్నుల గోదుమలు పండించాలని పాక్ లక్ష్యంగా పెట్టుకుంది. కానీ, నీటి కొరత వచ్చింది. పులి మీద పుట్రలా ఆర్థిక వ్యవస్థ బలహీనపడింది. జూన్‌లో వరదలతో వ్యవసాయ భూమి దెబ్బతిని, ఉత్పత్తి పడిపోయింది. రష్యా నుంచి లక్షల టన్నులు దిగుమతికి ఒప్పందం కుదుర్చుకోవాల్సి వచ్చింది. ఇవన్నీ ప్రకృతి శాపమనుకుంటే... ఎన్నడూ లేనంత ద్రవ్యో ల్బణం, పెట్రోలియమ్ ధరల పెంపు, రూపాయి విలువలో క్షీణత, దేశమే దివాళా తీసే పరిస్థితి - పాలకుల విధాన వైఫల్యానికి నిలువుటద్దాలు. గద్దె మీది పెద్దల తప్పులకు పౌరులు కష్టాల పాలయ్యారు. చిక్కు సమస్యల నుంచి దేశాన్ని బయటకు తెచ్చే కృషి చేయాల్సిన అధికార పక్షాలు ఆర్థికంగానే కాదు... ఆలోచనల పరంగానూ దివాళా తీయడం విషాదం. తక్షణ కర్తవ్యం గురించి ఆలోచించక, ఎంతసేపటికీ గత ప్రభుత్వాలపై నిందారోపణలకే పరిమితం కావడం విడ్డూరం.

గత ఏప్రిల్‌లో అవిశ్వాస తీర్మానం ద్వారా పదవి కోల్పోయిన తొలి పాక్ ప్రధానిగా ఇమ్రాన్ రికార్డు కెక్కితే, ఆయన స్థానంలో ప్రతిపక్ష పీఎంఎల్%--%ఎన్‌కు చెందిన షహబాజ్ షరీఫ్ గద్దెనెక్కారు. ప్రభుత్వం మారిందే కానీ, పార్లమెంట్ నిస్తేజంగా మారింది. వివిధ ప్రావిన్స్‌ల అసెంబ్లీలు ఏ క్షణం లోనైనా రద్దయ్యే పరిస్థితిలో పడ్డాయి. తీవ్రవాదం మరోసారి పడగ విప్పింది. ఏ రోజుకారోజు రాజకీయ సంక్షోభం ముదిరి, ఆర్థిక వ్యవస్థను దెబ్బతీశాయి.

దేశ ఆర్థిక పరిస్థితి దిగజారుతున్నా, రాజకీయ పెద్దలెవరూ నియమానుసారం నడుచుకొనే ప్రయత్నం చేయకపోవడం మరీ విడ్డూరం. ఇన్నేళ్ళుగా పాలనను పక్కనపెట్టి, భారత, అఫ్గాన్ గడ్డలపై తీవ్రవాదాన్ని పెంచి పోషించడమే వ్యూహాత్మక అస్త్రంగా భావించిన పాకిస్తాన్‌కు ఇప్పుడు అదే తీవ్రవాదం గుదిబండై కూర్చుంది. స్వయంకృత అపరాధాలను గుర్తించి, ఇకనైనా బుద్ధి మార్చుకోవాల్సిన సమయం వచ్చింది.

2011 నాటికి పాక్ అప్పులు ఆ దేశ జీడీపీలో 52.8 శాతం ఉంటే, గత ఏడాదికి 77.8 శాతానికి ఎగబాకాయి. అప్పులు తీర్చలేక, ఆహార సంక్షోభం నుంచి బయటపడలేక సతమతమవుతూ ఆ దేశం ఆపన్నహస్తం కోసం చూస్తోంది. దేశ ఆర్థికవ్యవస్థను పునర్నిర్మించడానికి అంతర్జాతీయ ద్రవ్యనిధి సంస్థ (ఐఎంఎఫ్) సాయం కోరుతూ పాక్ ప్రధాని జెనీవాకు వెళ్ళారు. ఆహారం, వైద్యసాయం, వ్యవసాయం, ప్రాథమిక వసతుల నిమిత్తం 10 కోట్ల డాలర్ల ఆర్థిక సాయం ఇస్తానంటూ అమెరికా మంగళవారం ప్రకటించింది.

సౌదీ అరేబియా సైతం పాక్‌లో తమ పెట్టుబడిని వెయ్యికోట్ల డాలర్లకు పెంచాలని యోచిస్తోంది. వరద బాధిత పాక్ కోలుకోవడానికి సోమవారం నాటి జెనీవా దాతల సదస్సులో వెయ్యి కోట్ల మేర వాగ్దానాలు రావడం నైతికంగా ఉత్సాహజనకమే. కానీ, వివిధ సంస్థలతో రానున్న మూడేళ్ళలో అందే సాయం పాక్ తక్షణ డాలర్ ద్రవ్యసంక్షోభాన్ని పరిష్కరించలేదు. తక్షణ ద్రవ్యసాయంతో ఆర్థిక వ్యవస్థకు ఊపిరులూదాలి.

ఐఎంఎఫ్‌తో సమస్యాత్మక సంబంధాలున్న పాక్ ఇప్పటికైతే కఠిన షరతులు ఆపాలని కోరింది. ఊహించినదాని కన్నా మెరుగైన సాయం అందినందుకు ప్రధానమంత్రి, బృందం సంతోషిస్తున్నా, ఇది తాత్కాలిక ఊరటే. స్థూల ఆర్థిక సంస్కరణలు చేపడితేనే దేశానికి దీర్ఘకాలిక పునరుద్ధరణ సాధ్యం. స్వయంగా ఆ దేశ ప్రధానమంత్రే చెప్పినట్టు పర్వతం లాంటి సమస్యలను అధిగమించడా నికి కాలంతో పోటీపడుతూ పాక్ పరుగులు తీయాలి. అయితే, మాటలు చెబితే చాలదు... చేతల్లో చూపెట్టాలి. ఆ బృహత్తర బాధ్యత దాయాది దేశపు విధాన నిర్ణేతలదే!

# టీచర్లకు శాశ్వత ప్రాతిపదికన పదోన్నతులు కల్పించాలి: పిఆర్టియు

**(విన్యూస్ – మచిలీపట్నం )** ఉపాధ్యాయులకు శాశ్వత ప్రాదిక పాతిపదికన పదోన్నతులు ఇవ్వకుండా పని సర్దుబాటు పేరుతో పదోన్నతులు ఇస్తామని ప్రభుత్వం పేర్కొనటం బాధాకరమని పిఆర్టియు కృష్ణ, ఎన్టీఆర్ జిల్లాల అధ్యక్షులు ఉండి రాణి ,షేక్ నవాబ్ జానీ లు తెలిపారు.మచిలీపట్నం లో డీఈవో తహరా సుల్తానా కలిసిన నేతలు మాట్లాడుతూ ఉపాధ్యాయుల పదోన్నతులపై స్పష్టత లేకుండా ఉపాధ్యాయులను ఉదయం రావాలని పేర్కొని సాయంత్రం ఏడు గంటలు కావస్తున్న పదోన్నతుల ప్రక్రియ ప్రారంభించకపోవడం పట్ల నేతలు ఆవేదన వ్యక్తం చేశారు. వేలాదిగా ఉపాధ్యాయులకు పదోన్నతులు కల్పిస్తున్నామని ఉపాధ్యాయులకు ముందే సంక్రాంతి పండుగ వచ్చిందంటూ పత్రికల్లో హడావుడి చేసి తాత్కాలిక సర్దుబాటు చేస్తామనటం సరికాదన్నారు. ప్రభుత్వ నిర్ణయాలు ఉపాధ్యాయులను అవమానపరిచేలా ఉన్నాయని, ప్రభుత్వ పాఠశాలల్లో




విద్యార్థుల చదువులకు ఆటంకాలు కలిగించేలా ఉన్నాయని విమర్శించారు. ప్రభుత్వం హడావుడితో తీసుకునే నిర్ణయాలే తప్ప ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసేవిగా లేవని పేర్కొన్నారు. పని సర్దుబాటు పేరుతో ప్రాథమికోన్నత పాఠశాలల్లో స్కూల్ అసిస్టెంట్ పోస్టులు తొలగించడం వల్ల ఆరు,ఏడు,ఎనిమిది తరగతుల విద్యార్థులకు తీవ్ర అన్యాయం జరుగుతుందని పేర్కొన్నారు. ఇప్పటికైనా పదోన్నతులు,ఇతర అంశాలపై అంశంలో క్షేత్రస్థాయిలో ఉపాధ్యాయులతో, వర్క్ షాప్ నిర్వహించి విద్యార్థులకు, ఉపాధ్యాయులకు నష్టం జరగకుండా నిర్ణయాలు తీసుకోవాలని డిమాండ్ చేశారు .ఈకార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి మధు నాగుల మనోహర్,నేతలు వీరమల్లు సుభాష్ చంద్రబోస్ తదితరులు పాల్గొన్నారు.

# అట్టహాసంగా 2వ జాతీయ సౌత్ జోన్ షూటింగ్ బాల్ పోటీలు ప్రారంభం.

**(వి న్యూస్ విజయవాడ):** ఎనికేపాడులోని విజయ ఇంజనీరింగ్ కళాశాలలో గురువారం జాతీయ స్థాయి సీనియర్ పురుషుల, మహిళల, జూనియర్ బాల బాలికల షూటింగ్ బాల్ పోటీలు ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో షూటింగ్ బాల్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా అబ్జర్వర్ గా జీత్ రాజ్ తోమర్ పాల్గొని ఘనంగా పోటీలను ప్రారంభించారు. జీత్ రాజ్ మాట్లాడుతూ శారీరక దృఢత్వానికి మానసిక శక్తికి క్రీడల దోహదపడతాయని అన్నారు అలాగే ప్రతి ఒక్కరు క్రీడలను తమ జీవితంలో భాగస్వాగతం చేసుకోవాలన్నారు. అనంతరం రాష్ట్ర షూటింగ్ బాల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి పరశు రాముడు షూటింగ్ బాల్ క్రీడా విధి విధానాలను షూటింగ్ బాల్ ప్రాముఖ్యతను క్రీడాకారులకు



వివరించారు. షూటింగ్ బాల్ క్రీడా కేంద్ర యువజన మంత్రిత్వ శాఖ గుర్తింపు పొందిందని ,ప్రతి ఒక్కరు క్రమం తప్పకుండా నిరంతరం షూటింగ్ బాల్ సాధన చేయాలని కోరారు. ఈ పోటీలలో 6 రాష్ట్రాల నుండి బాల బాలికలు పాల్గొన్నట్టు ఆర్గనైజింగ్ కార్యదర్శి పోకతోట శ్రావణి తెలిపారు. ఈ కార్యక్రమంలో విజయ ఇంజనీరింగ్ ప్రిన్సిపల్ డాక్టర్ జి చెంచమ్మా మాట్లాడుతూ తమ కళాశాలలో సౌత్ జోన్ పోటీలు జరగటం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో షూటింగ్ బాల్ ఫెడరేషన్ ప్రతినిధి డాక్టర్ జి గంగాధరయ్య, ఐలయ్య,ఏపి సాఫ్ట్ ఎగ్జికటివ్ డైరెక్టర్ అబ్దుల్ కరీం, ఆర్గనైజింగ్ ఉమ్మడి జిల్లా కార్యదర్శి విజయ్ కుమార్, రాష్ట్ర షూటింగ్ బాల్ సంఘ ఉపాధ్యక్షులు జి.మురళి, అనిల్ వ్యాయామ ఉపాధ్యాయులు గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# కోడి పందేలు నిర్వహిస్తే కఠిన చర్యలు - ఆర్ డివో

**(విన్యూస్, మచిలీపట్నం):** కోడి పందేలు, జూదక్రీడలు నిర్వహించే వారి పట్ల కఠిన చర్యలు తీసుకుంటామని బందరు ఆర్ డివో ఐ. కిషోర్ చెప్పారు.

గురువారం తన కార్యాలయంలో సంక్రాంతి పండుగ సందర్భంగా చట్టవిరుద్ధంగా నిర్వహించే కోడి పందేలు, ఇతర జూద క్రీడల నివారణకు తీసుకోవలసిన చర్యలపై ఆయన బందరు డివిజన్ తహసిల్దార్లు, పోలీస్ అధికారులతో చర్చించారు.హొఈ సందర్భంగా ఆర్ డివో మాట్లాడుతూ బందరు డివిజన్‌లో కోడి పందేలు, జూదక్రీడలు యే మూలన జరిగినా తక్షణం స్పందించి కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. కోడి పందేలు నిర్వహించుట, పాల్గొనుట చట్టరీత్య నేరమని, నింబంధనలు ఉల్లంఘించిన వారిపై సెక్షన్





10 ఆంధ్రప్రదేశ్ యాక్టు 1974, సెక్షన్ 34 జంతు హింస నివారణ చట్టం 1960 ప్రకారం క్రిమినల్ చర్యలు తీసుకుంటామన్నారు. కోడి పందేలు నిర్వహించకుండా ప్రజల్లో అవగాహన కల్పించాలని, అందుకు గ్రామాల్లో టాంటాం వేయించాలన్నారు. గతంలో కోడి పందేలు నిర్వహించిన వారు, కోడి కత్తులు కట్టే వారిపై బైండోవర్ కేసులు నమోదు చేయాలని అధికారులకు సూచించారు. కోడి పందేలపై సమాచారం అందిన వెంటనే తక్షణం స్పందించి బరులను ధ్వంసం చేసి తగిన చర్యలు తీసుకోవాలన్నారు.

ఈ సమావేశంలో బందర్ డివిజన్ తహసిల్దార్లు, పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

# రాజమాత రాష్ట్రమాత జిజాబాయి జయంతి సందర్భంగా ఘనంగా నివాళి

**(వి న్యూస్, తెలంగాణ):** పబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా తెలంగాణ రాష్ట్ర ప్రచార కార్యదర్శి వాగ్మారే అభిషేక్ రాజమాత రాష్ట్ర మాత. జీజ బాయి భోసలే అని పిలుస్తారు. (12 జనవరి 1598 – 17 జూన్ 1674) చత్రపతి శివాజీ మహారాజ్ తల్లి మాత జీజ బాయి గ్రెగోరియన్ లేదా ఆంగ్ల క్యాలెండర్ ప్రకారం ఆమె పుట్టిన రోజు జనవరి 12న ఆమె జయంతి సంప్రదాయ మరాఠీ క్యాలెండర్ ప్రకారం పౌష్ పూర్ణిమ రోజు లేదా పౌస్ నెలలోని పౌర్ణమి జరుపుకుంటారు. జీజామాత యొక్క ధైర్యం. దృఢమైన కర్తవ్య భావం. ఆత్మగౌరవం , దృఢత్వం శివాజీ



మహారాజ్ ను గొప్ప మరాఠా పాలకుడు , యోధుడు కావడానికి ప్రేరేపించాయి. జీజా బాయి అహ్మద్ నగర్ కు చెందిన లాఖుజి రాజే జాదవరావ్ దంపతులకు ప్రస్తుతం మహారాష్ట్రలోని బుల్దానా జిల్లాలోని సింద్ ఖేడ్ సమీపంలోని దెల్ గావ్ లో జన్మించింది. లాఖోజి రాజే జాదవ్ మరాఠా కులినుడు. నిజాం షాహి సుల్తానుల కింద పనిచేస్తున్న మిలిటరీ వెరుల్ గ్రామానికి చెందిన మాలోజి భోంస్లే కుమారుడు షాహజీ భోంస్లే తో జీజా బాయికి చిన్నతనంలోనే వివాహం జరిగింది. ఆమె శివాజీ మహారాజ్ గర్భవతిగా ఉన్నప్పుడు కూడా అనేక కష్టాలను అనుభవించవలసి వచ్చింది. హిందువుల రక్షకుడు తప్పనిసరిగా ఉండాలనే ఆమె సంకల్పనాన్ని బలపరిచింది అలాంటి కష్టాలేహొ,హొదాని ఫలితమే గొప్ప మరాఠా యోధుడు చత్రపతి శివాజీ మహారాజ్ ను మరాఠా సామ్రాజ్యన్ని పాపకుడు చేసిందని రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా (అత్వాలే) తెలంగాణ రాష్ట్ర ప్రచార కార్యదర్శి వాగ్మారే అభిషేక్. రాజమాత రాష్ట్ర మాత జిజాబాయి మాతకు జయంతి సందర్భంగా ఘనంగా నివాళి అర్పించాడు.

# ఈడేపల్లి శాఖ గ్రంథాలయంలో స్వామి వివేకానంద కు నివాళులు

**(వి న్యూన్ మచిలీవట్నం):** గురువారం ఈడేపల్లి శాఖ గ్రంథాలయంలో శ్రీ స్వామి వివేకానంద జయంతి కార్యక్రమం నిర్వహించడం జరిగింది.స్వామి వివేకానంద చిత్రపటానికి పూలమాలలు సమర్పించి, నివాళులు అర్పించడం జరిగింది. విశ్రాంత హౌసింగ్ ఏఈ స్వామి వివేకానంద జీవిత చరిత్ర





గురించి క్లుప్తంగా చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమములో గ్రంథాలయ పాఠకులు, గ్రంథాలయ నిర్వాహకురాలు కోన వెంకటేశ్వరమ్మ పాల్గొన్నారు...

# రావి నాయకత్వంలో "సైకో పోవాలి, సైకిల్ రావాలి" ప్రారంభం

## - గుడివాడలో తెలుగుదేశం జెండాను ఎగురవేస్తా
## - యువగళం పాదయాత్రను జయప్రదం చేయండి
## - మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు పిలుపు

**(వి న్యూస్ గుడివాడ):** కృష్ణాజిల్లా గుడివాడ పట్టణంలో మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు నాయకత్వంలో "సైకో పోవాలి, సైకిల్ రావాలి" అంటూ వినూత్న కార్యక్రమాన్ని గురువారం ప్రారంభించారు. ముందుగా స్థానిక నీలామహల్ రోడ్డులోని శ్రీ విజయ దుర్గ అమ్మవారి ఆలయంలో పూజలు చేశారు. ఈ సందర్భంగా "సైకో పోవాలి, సైకిల్ రావాలి" అంటూ టిడిపి శ్రేణులతో కలిసి 108 సార్లు నినాదాలు చేయడం జరిగింది. అనంతరం మాజీ ఎమ్మెల్యే రావి మాట్లాడుతూ గత 20 ఏళ్లుగా గుడివాడ పట్టణానికి పట్టిన కొడాలి నాని శనిని అంతమొందించే రోజులు దగ్గర పడ్డాయన్నారు. సైకో పాలన నుండి ప్రజలను విముక్తులను చేయడమే లక్ష్యంగా చంద్రబాబు నాయకత్వంలో పోరాడతామని తెలిపారు. ఇదిలా ఉండగా బుధవారం సాయంత్రం టీడీపీ కార్యాలయంలో జరిగిన విలేఖర్ల సమావేశంలో రావి మాట్లాడుతూ ఎన్టీఆర్ టూ వైఎస్సార్ ఛారిటబుల్ ట్రస్ట్ ముసుగులో ఎమ్మెల్యే కొడాలి నాని వ్యాపారం చేసుకుంటున్నాడని మండిపడ్డారు. సంక్రాంతి సందర్భంగా ఎడ్ల పందాలతో పాటు జూదం వంటివి కూడా జరుగుతున్నాయన్నారు. ఎన్టీఆర్ పేరును చెడగొడుతున్నారని, ఆ పేరును తలచుకోడానికి కూడా అర్హత లేదన్నారు. విజయవాడ లో హెల్త్ యూనివర్సిటీకి ఉన్న ఎన్టీఆర్ పేరును కూడా తొలగించారన్నారు. ఎంతో పట్టుదలతో దేశంలోనే తలమానికమైన హెల్త్ యూనివర్సిటీని ఎన్టీఆర్ విజయవాడలో నెలకొల్పారని గుర్తుచేశారు. దీనికి దివంగత రాజశేఖర్ రెడ్డి పేరు పెట్టడం దుర్మార్గమన్నారు. గత 20 ఏళ్లుగా గుడివాడ నియోజకవర్గ ప్రజలను మోసం చేయడమే జరుగుతోందన్నారు. ప్రజలు తమ జీవితాలు బాగుపడతాయన్న ఆశతో ఎదురుచూస్తూనే ఉన్నారన్నారు. ఒక్క అవకాశం ఇవ్వాలని




ప్రజలను కోరుతున్నానని చెప్పారు. గుడివాడ ప్రజలు ఎమ్మెల్యే కొడాలి నాని ని ఓడించడానికి సిద్ధంగా ఉన్నారని తెలిపారు. గుడివాడలో తెలుగుదేశం జెండాను ఎట్టి పరిస్థితుల్లో ఎగురవేస్తామని చెప్పారు. వచ్చే ఎన్నికల్లో రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీకి ప్రజలు పట్టం కడతారన్నారు. తెలుగుదేశం హయాంలోనే గుడివాడలో పేదలకు 10వేల ఇళ్ళను కేటాయించామని, 95 శాతం నిర్మాణాలను పూర్తి చేశామన్నారు. వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత మట్టిని తరలించి రూ.కోట్లు దోచుకున్నారన్నారు. గుడివాడలో జరిగిన దోపిడీలు, దుర్మార్గాలు, అరాచకాలు, భూకబ్జాలు, అసాంఘిక కార్యక్రమాలను అరికడతానని హామీ ఇచ్చారు. రాష్ట్రంలో నారా లోకేష్ పాదయాత్ర చేస్తున్నారని, దీనిద్వారా యువతలో భరోసాను నింపనున్నారని తెలిపారు. గత నాలుగేళ్ళ పాలనలో యువత పూర్తిస్థాయిలో మోసపోయిందన్నారు. యువత కష్టాలను తెలుసుకుంటూ రాబోయే రోజుల్లో ఏ విధంగా బలోపేతం చేయాలనే దానిపైనే యువగళం పాదయాత్ర జరుగుతోందన్నారు. ఈ పాదయాత్రకు మద్దతు తెలపాలని పిలుపునిచ్చారు. గుడివాడలో ఎంతో మంది టీడీపీ కార్యకర్తలపై అక్రమంగా కేసులు పెట్టారన్నారు. ఆస్థులను కూడా నష్టపోయారన్నారు. అధికారంలోకి వచ్చిన వెంటనే అందరికీ న్యాయం చేస్తానని రావి చెప్పారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు యార్లగడ్డ సుధారాణి, పోలాసి ఉమామహేశ్వరరావు, డాక్టర్ గోర్జి సత్యనారాయణ, గోకవరపు సునీల్, షేక్ జానీ షరీఫ్, వేణుబాబు, ముళ్ళపూడి రమేష్ చౌదరి తదితరులు పాల్గొన్నారు.

# చేయూతనందించిన బెరాకా మినిస్ట్రీస్ ను ప్రశంసించిన కలెక్టర్



**(వి న్యూస్ మచిలీపట్నం):** అవసరాలను గుర్తించి చేయూత నివ్వడం గొప్ప విషయమని బెరాకా మినిస్ట్రీస్ నిర్వహకుడు కిరణ్ పాల్ ని ప్రశంసించారు కృష్ణా జిల్లా కలెక్టర్ రంజిత్ భాష మచిలీపట్నం గురువారం నాడు కలెక్టర్ ఛాంబర్ లో బెరాకా మినిస్ట్రీస్ ఆధ్వర్యంలో ఆర్థికంగా వెనుకబడిన విద్యార్థులు ఉన్నత చదువుల కోసం స్థానికులకు, పాత్రికేయ పిల్లలకు చేయూత అందించారు విద్య, వైద్యం, క్రీడలు కోసం రూ:4 లక్షలకు సంబంధించిన చెక్కులను, చదువు నిమిత్తం ల్యాప్ టాప్ ను బెరాకా మినిస్ట్రీస్ నిర్వహకులు కలెక్టర్ చేతుల మీదుగా అందించడం జరిగినది ఈ కార్యక్రమంలో సంఘ ప్రాజెక్ట్ డైరెక్టర్ నాగిరెడ్డి డానియల్, సూరత్ ప్రసాద్ వెలుగు ఫౌండేషన్ అధ్యక్షులు చందమామ తదితరులు పాల్గొన్నారు.

# విశ్వహిందూ పరిషద్ ఆధ్వర్యంలో వివేకానంద స్వామి 160 వ జయంతి




**(వి న్యూస్ మచిలీపట్నం):** విశ్వహిందూ పరిషద్ కృష్ణా జిల్లా వారి ఆధ్వర్యంలో వివేకానంద స్వామి 160 వ జయంతిని స్థానిక బచ్చుపేట లోని హిందూ కాలేజీ ఆవరణలో ఘనంగా నిర్వహించారు. ప్రాంత సేవాధికారి డా ఉడత్తు శ్రీనివాసరావు, జిల్లా కోశాధికారి కోట శ్రీకాంత్, ప్రఖండ ప్రతినిధి పులవర్తి శ్రీనివానరావు, తదితరులు ప్రసంగించారు డా ఉడత్తు మాట్లాడుతూ గురు శిష్యుల సంబంధం గురుంచి మాట్లాడవలసి వస్తే రామకృష్ణ పరమహంస, వివేకానంద స్వామి వారినే తప్పక చెప్పవలసి వస్తుంది. పిన్న వయస్సు లోనే అనేక దేశాలు తిరిగి భారత దేశ ఘనతను ప్రపంచానికి తెలియచేశారన్నారు. అమెరికా దేశంలో వివేకానంద చేసినప్రసంగం భారతీయులు ఎవ్వరు మరువరన్నారు పాఠ్యంశాలలో వీరి చరిత్ర చేర్చడం ముదావహం అన్నారు యువతకు ఆదర్శవంతుడు. వీరిని ఆదర్శంగా తీసుకొని యువత నడవాలన్నారు.

# ఆర్ పేట సిఐగా ఆర్ రవికుమార్




**(వి న్యూస్ మచిలీపట్నం):** ఆర్ పేట సీఐగా ఆర్ రవికుమార్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. ప్రస్తుతం సీఐగా పనిచేస్తున్న కొండయ్యను వి ఆర్ కి పంపుతూ ఏలూరు డిఐజి పాలరాజు ఆదేశాలు జరిగే చేశారు. డి ఐ జి ఆదేశాల మేరకు గురువారం బాధ్యత స్వీకరించిన రవికుమార్ , అనంతపురం జిల్లా ఎస్పీ పి జాషువాను మర్యాదపూర్వకంగా కలిసిన రవికుమార్.హౌఎస్పీతో పాటు అడిషనల్ ఎస్పి ఎన్ వెంకట రామాంజనేయులు, బందర్ డిఎస్పీ మాసూం భాషాలను మర్యాదపూర్వకంగా కలిసిన సీఐ. సంక్రాంతి పండుగకు ఒక్కరోజు ముందు కొండయ్యను వీఆర్ లో పెట్టి, రవికుమార్ ను ఆర్ పేట కు బదిలీ చేస్తూ డిఐజి నిర్ణయం తీసుకోవడం పోలీసు వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది.

# మైక్రో చిత్రకళకు అప్పారావు సేవలు అభినందనీయం : బందరు తాసిల్దార్ సునీల్ బాబు




**(వి న్యూస్, మచిలీపట్నం):** జాతీయస్థాయిలో వందలాది ప్రదర్శనలు ఇచ్చిన ప్రముఖ మైక్రో చిత్రకళ కళాకారుడు గేదెల అప్పారావు చిత్రకళ రంగానికి చేస్తున్న సేవలు అభినందనీయమని తాసిల్దార్ డి. సునీల్ బాబు అన్నారు. మచిలీపట్నం రిటైర్డ్ ఉద్యోగుల సమావేశపహాలులో భారతీయ సాహిత్య పరిషత్ ఆధ్వర్యంలో గేదెల అప్పారావు మైక్రో చిత్ర కళా ప్రదర్శనను తాసిల్దార్ సునీల్ బాబు ప్రారంభించారు.గేదెల అప్పారావు మైక్రో చిత్రకళ ప్రదర్శనను ప్రారంభించిన 50 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఏర్పాటుచేసిన ఈ ప్రదర్శనలో నువ్వు గింజ పై గాంధీ చిత్రం కంది బద్ద పై మదర్ తెరిసా దోస గింజ పై ఎన్టీ రామారావు పేరునునీర గింజపై ఏసుప్రభు సిలువను మైక్రో చిత్రాలను ప్రదర్శించారు.మైక్రో చిత్రకారుడు మైక్రో చిత్రకారుడు గేదెల అప్పారావు మాట్లాడుతూ తిరుమల తిరుమలలో టీటీడీ అవకాశం ఇస్తే మళ్లీ ప్రదర్శనలు ఏర్పాటు చేస్తానని తెలిపారు పరిషత్ అధ్యక్షులు కార్మూడి రాజేంద్రప్రసాద్ అధ్యక్షత వహించారు ఈ కార్యక్రమంలో కార్యదర్శి ముదిగొండ శాస్త్రి తదితరులు పాల్గొన్నారు.

# నారాయణ విద్యాసంస్థలో సంక్రాంతి వేడుకలు



**(వి న్యూస్ హనుమాన్ జంక్షన్):** హనుమాన్ జంక్షన్ లోని స్థానిక నారాయణ విద్యాసంస్థలో సంక్రాంతి వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏజీఎం అనిల్ కుమార్, అకాడమిక్ డీన్ దుర్గా రవిశంకర్, ప్రిన్సిపాల్ ప్రవీణ్ కుమార్, ఏవో శ్యాంప్రసాద్ పాల్గొన్నారు. విద్యార్థినీ, విద్యార్థులు సంక్రాంతి పండుగ సంబంధించిన విశేషాలు, వేషధారణతో సహా వివరించారు. ఈ కార్యక్రమంలో సంక్రాంతి పండుగ విశేషాలు, భోగి పళ్ళు వాటి విశిష్టత, భోగి మంటలు గురించి విద్యార్థులకు తెలియజేశారు.

# హాకీ పోటీలలో ఫైనల్స్ కు చేరిన కాకినాడ, విశాఖపట్నం జట్లు -హో సెమీ ఫైనల్స్ ను ప్రారంభించిన హాకీ ఆంధ్రప్రదేశ్ సభ్యుడు రాజశేఖర్



**(వి న్యూస్, ఏలూరు):** క్రీడా స్ఫూర్తితో ముందడుగు వేస్తే విజయం తథ్యమని హాకీ ఆంధ్రప్రదేశ్ సభ్యుడు, రాజ్ భవన్ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి పిఎస్ రాజశేఖర్ అన్నారు. ఏలూరు సి ఆర్ ఆర్ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ కేంద్రంగా జరుగుతున్న 13వ ఆంధ్రప్రదేశ్ సీనియర్ మహిళల అంతర్ జిల్లా హాకీ ఛాంపియన్ షిప్ పోటీలకు గురువారం ఆయన ముఖ్య అతిధిగా హాజరయ్యారు. కాకినాడ, అనంతపురం జిల్లా జట్ల మధ్య సెమీ ఫైనల్ మ్యాచ్ జరగనుండగా, ఆ బృందాలను పరిచయం చేసుకుని పోటీని ప్రారంభించారు. ఈ సందర్భంగా రాజశేఖర్ మాట్లాడుతూ హాకీ క్రీడకు పూర్వవైభవం తీసుకురావాలసిన బాధ్యత నేటి యువతపై ఉందని సూచించారు. శుక్రవారంతో పోటీలు ముగియనుండగా ఫైనల్స్ కు కాకినాడ, విశాఖపట్నం జట్లు చేరుకున్నాయి. గత మూడు రోజులుగా విభిన్న జిల్లాల నుండి వచ్చిన 14 జట్లు ఛాంపియన్ షిప్ కోసం పోటీ పడ్డాయి. కార్యక్రమంలో అసోసియేషన్ ఏలూరు జిల్లా కార్యదర్శి సతీష్, పరిశీలకుడు రవిరాజా, రాష్ట్ర స్థాయి క్రీడాకారులు సుధాకర్ తదితరులు పాల్గొన్నారు

# ఫార్మా క్రికెట్ చాంపియన్స్ విజేత 'నిప్స్'

## - రన్నర్స్‌గా విజ్ఞాన్ ఫార్మసీ కళాశాల
## - విజ్ఞాన్ ఫార్మసీలో వైభవంగా ముగిసిన జాతీయస్థాయి క్రికెట్ పోటీలు




**(విన్యూస్, చేబ్రోలు):** 'ఫార్మా క్రికెట్ చాంపియన్స్ టౌర్నమెంట్– 2కే23" జాతీయ స్థాయి క్రికెట్ ట్రోఫీని నిప్స్ ఫార్మసీ కళాశాల జట్టు గెలుపొందింది. చేబ్రోలు మండలం వడ్లమూడిలోని విజ్ఞాన్ ఫార్మసీ కళాశాలలో గురువారం డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ ఆధ్వర్యంలో "ఫార్మా క్రికెట్ చాంపియన్స్ టౌర్నమెంట– 2కే23" జాతీయ స్థాయి పోటీల క్రికెట్ ఫైనల్ మ్యాచ్‌ను విజ్ఞాన్ ఫార్మసీ కళాశాల ప్రాంగణంలో నిర్వహించారు. ముగింపు పోటీలకు ముఖ్య అతిథిగా ఫార్మసీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పీ.శ్రీనివాసబాబు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలు శారీరక ఉల్లాసానికే కాకుండా మానసిక ఉల్లాసానికి కూడా దోహదపడుతాయని పేర్కొన్నారు. విద్యార్థులు తరచూ క్రీడల్లో పాల్గొంటే ఎనలేని ప్రయోజనాలు సొంతమవుతాయన్నారు. విద్యార్థులు ఓటమినే విజయానికి తొలి మెట్టుగా మలుచుకోవాలన్నారు. విద్యార్థులు క్రీడల్లో పోటీతత్వం కలిగి ఉండాలని, బలమైన దేశం కావాలంటే అది ఒక క్రీడలతోనే సాధ్యమని తెలిపారు. అనంతరం గెలుపొందిన జట్ల సభ్యులకు ట్రోఫీలు అందాంచాడు. టోర్నీలో ఉత్తమంగా రాణించిన క్రీడాకారులను అభినందించి ప్రోత్సాహక బహుమతులు అందించాడు. కార్యక్రమంలో ఆయా విభాగాల డీన్లు, అధిపతులు, అధ్యాపక సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

**స్కోరు వివరాలు**

టాస్ గెలిచి మొదట బ్యాటింగ్ చేసిన విజ్ఞాన్ ఫార్మసీ కళాశాల జట్టు నిర్ణీత 10 ఓవర్లలో 3 వికెట్ల నష్టానికి 116 పరుగులు చేసింది. లక్ష్యఛేధనలో నిప్స్ ఫార్మసీ కళాశాల జట్టు 9.5 ఓవర్లలో 4 వికెట్లు నష్టపోయి 117 పరుగులు చేసి 6 వికెట్ల తేడాతో గెలుపొందింది. బ్యాటింగ్‌లో నిప్స్ ఫార్మసీ కళాశాల ఆటగాడు నవీన్ 57 పరుగులతో అజేయంగా నిలిచి జట్టును విజయతీరాలకు చేర్చాడు.

టోర్నీలో బెస్ట్ బ్యాట్స్‌మెన్ : సందీప్ (విజ్ఞాన్ ఫార్మసీ కళాశాల)

టోర్నీలో బెస్ట్ బౌలర్ : ప్రశాంత్ ( విజ్ఞాన్ ఫార్మసీ కళాశాల)

టోర్నీలో బెస్ట్ ఆల్‌రౌండర్ : ప్రశాంత్ ( విజ్ఞాన్ ఫార్మసీ కళాశాల)

V స్మార్ట్ యాడ్స్

**Insurance**

యునైటెడ్ ఇండియా ఇన్సూరెన్స్ కంపెనీ ద్వారా అన్ని రకాల వాహనాలకు ఇన్సూరెన్స్ చేయించబడును. ఇన్సూరెన్స్ చేయించుకోదలచిన వారు సంప్రదించండి: టి.సి.ఎన్ శ్రీనివాస్. 9246761404 08672-221097

**మస్కిటో డోర్స్&విండోస్**

చక్రిస్ మస్కిటోడోర్స్&విండోస్... అల్యూమినియమ్ మస్కిటో డోర్స్&విండోస్ తయారు చేయబడును. మరియు రిపేర్ చేయబడును. సంప్రదించండి: చక్రిస్ మస్కిటోడోర్స్&విండోస్ గొడుగుపేట-మచిలీపట్నం సెల్:9182197822 9121605277

వి స్మార్ట్ యాడ్స్ కేవలం రూ.100/-లకే స్మార్ట్ యాడ్.. సంప్రదించండి 9848667347

ఆర్గానిక్ తేనె సెల్: 7981850205



ఆర్గానిక్ తేనె మచిలీపట్నంలో... ఆర్గానిక్ తేనె కోసం సంప్రదించండి: 7981850205

శ్రీ శివరామకృష్ణ జ్యోతిష్యాలయము శంకర మఠం ప్రక్కన, గొడుగుపేట, మచిలీపట్నం. జాతక పరిశీలన చేసి వివాహ, ఉద్యోగ, వ్యాపార, సంతాన తదితర విషయాల్లో దోషాలకు పరిహారాలు సూచింపబడును. వివాహ పొంతన పరిశీలింపబడును. సుముహూర్త నిర్ణయం చేయబడును. సంప్రదించండి : 96407 54054-91828 17435

**తక్కువధరకే ప్రకటనలు**

ఇల్లు/స్థలం అమ్మలన్నా, కొనాలన్నా, అద్దెకు ఇవ్వాలన్నా, ఉద్యోగం కావాలన్నా, ఉద్యోగులు కావాలన్నా తక్కువ ధరతో విన్యూస్‌లో ప్రకటన ఇచ్చి నిశ్చింతంగా ఉండండి. మరిన్ని వివరాలకు సంప్ర: 9848667347

**అమ్మబడును**

మచిలీపట్నం శివారు రాడార్ కేంద్రం దగ్గర కళ్యాణీటౌన్‌షిప్‌లో 300గజాల ఫ్లాట్ అమ్మబడును. కావల్సిన వారు సంప్రదించండి: సెల్: 7032931205 సంప్రదించు వేళలు: ఉదయం11 - 2పిఎం

మచిలీపట్నం పరిసర ప్రాంత ప్రజలకు సదవకాశం వాటర్ సర్వీసింగ్ & ఇంజన్ ఆయిల్ (జనరల్ సర్వీస్‌తో) కేవలం రూ. 449/-లకే బైక్ జాబ్ కార్డు ఇవ్వబడుతుంది. ప్రతి ఒక్కరు ఈ అవకాశమును వినియోగించుకోవలసినదిగా మనవి. నందిని ఆటోమొబైల్ అన్నిరకముల టూవీలర్ స్పేర్ పార్ట్స్ & ఇంజన్ ఆయిల్స్ మరియు టైర్లు లభించును. సెల్ : 7396 7396 79 నవరంగ్ ఆటో కన్సల్టెన్సీ లక్ష్మీటాకీస్ సెంటర్, డి-మార్టు రోడ్, మచిలీపట్నం - 521 002. సెల్ : 9848520822



**వంట మనిషి కావలెను**

మచిలీపట్నం జల్లువారితోట డీమార్టు వెనుక నలుగురు గల కుటుంబంనకు వంట మనిషి కావలెను. (నాన్‌వెజ్) సంప్రదించండి: (ఉదయం10 నుంచి2గంటల) సెల్:7032931205

**అద్దెకు ఇవ్వబడును**

జిల్లా కోర్టు సాయిబాబాగుడి ఎదురురోడ్డులో తూర్పు ఫేస్‌లో 1,2 ఫ్లోర్లలో కమర్షియల్ స్పేస్ అద్దెకు ఇవ్వబడును. బ్యాంకులకు, డాక్టర్లకు మొ॥లగు వారు సంప్రదించండి. లిఫ్ట్ సౌకర్యం కలదు. సంప్రదించండి: 7997883575 9347576464 9515237110

**స్థలం అమ్మబడును.**

డోకిపర్రు వెంకటేశ్వరస్వామి గుడి సమీపంలో నిడుమోలు-కౌతవరం మెయిన్ రోడ్డులో 16సెంట్ల భూమి అమ్మకానికి కలదు. 60-120 సైజులో గల కమర్షియల్ భూమి కావల్సిన వారు వెంటనే సంప్రదించండి: సంప్రదించండి: 7997883575 9347576464

వి న్యూస్



# చిన్నవయసులోనే చార్టెడ్ అకౌంట్ పూర్తి

## - పలు సంఘాల అభినందనలు..

**(విన్యూస్, మచిలీపట్నం):** మచిలీపట్నం చెందిన ఉదయగిరి పవనాగ్ (21) అతి చిన్న వయసులో చార్టెడ్ అకౌంట్ పూర్తి చేసి 2022 ›23 మచిలీపట్నంలో అగ్రస్థానంలో నిలిచిన పవనాగ్ నీ గురువారం లంకిశెట్టి ఫ్రెండ్స్ సర్కిల్ , పలు సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. మచిలీపట్నం మెడికల్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ అధ్యక్షులు ఉదయగిరి సురేష్ కుమారుడు ఉదయగిరి పవనగ్ 21 సంవత్సరాలకే చార్టెడ్ అకౌంట్ పూర్తి చేసి నేటి యువతకి ఆదర్శప్రాయంగా నిలిచాడు అని న్యాయవాది లంకిశెట్టి ఫ్రెండ్స్ సర్కిల్ కన్వీనర్ లంకిశెట్టి బాలాజీ అన్నారు. ఏకకాలంలో చార్టెడ్ అకౌంట్, బీకాం, సీ.ఎం.ఎ. డిగ్రీలు పొంది తన ప్రతిభ కనబరిచిన పవనాగ్ రాబోయే రోజుల్లో మరింత ఎదగాలని ఆయన అన్నారు. అతి



చిన్న వయసులో అందరికీ పవానగ్ అందరికీ రోల్ మోడల్ అని ఆయన అన్నారు. భారతదేశంలో ప్రస్తుతం సుమారు మూడు లక్షల మంది చార్టెడ్ అకౌంట్లు ఉన్నారని, వారి అవశ్యకత మరింత పెరిగిందని అన్నారు. ఈ ఏడాది భారతదేశ వ్యాప్తంగా 150,000 మంది సీఏ ఫైనల్ హాజరుగా దేశవ్యాప్తంగా 12,78 మాత్రమే అర్హత పొందారని,వారిలో మచిలీపట్నం నుండి ఏకైక వ్యక్తిగా పవనాగ్ ఎంపిక కావడం అభినందనీయమని బాలాజీ అన్నారు. ఈ కార్యక్రమంలో 15వ వార్డు మాజీ కౌన్సిలర్ లంకిశెట్టి వనజ, మచిలీపట్నం కెమిస్ట్ , డ్రగ్గిస్ట్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు ఉదయగిరి సురేష్ మాదిరెడ్డి అంజిబాబు, మదర్ తెరిసా సేవాసమితి అధ్యక్షుడు పైడిపాముల గురు ప్రసాద్, పట్టణ జనసేన పార్టీ అధ్యక్షులు గడ్డం రాజు , తదితరులు పవనాగ్ ను సన్మానించారు పాల్గొన్నారు

# స్వామి వివేకానంద 160వ జయంతి



**(వి న్యూస్, పొన్నూరు):** స్వామి వివేకానంద 160వ జయంతిని పురస్కరించుకొని పొన్నూరు బ్లడ్ వెల్ఫేర్ అసోసియేషన్ పొన్నూరు వారి ఆధ్వర్యంలో తిరుమలశెట్టి రామస్వామి , లోవరాజు సహకారంతో వివేకానంద సేవా సమితి చైల్డ్ హాస్టల్ నందు మిక్సర్ గ్రైండర్ అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సమస్త అధ్యక్షులు తిరుమల శెట్టి ఉమాశంకర్ వివేకానంద సేవా సమితి సభ్యులు గండు శ్రీనివాసరావుహౌహౌవద్రానం ఉదయ్ కుమార్ కార్యదర్శి గుడివాడ పవన్ చక్రవర్తి తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# నిమ్మరాజు కు సత్కారం



**(వి న్యూస్ విజయవాడ) :** తెలుగు భాష కు నిలువుటద్దం.... సంఘహౌహౌఅధ్యక్షులు మాజీ ఉ పసభాపతి మండలి బుద్ధ ప్రసాద్ సారధ్యంలో ...భారత పూర్వపు ఉప రాష్ట్రపతి ఎం. వెంకయ్యనాయుడు ప్రారంభించిన ఐదవ ప్రపంచ తెలుగు రచయితల మహాసభలు దాదాపు 1700 మంది దేశ, విదేశీ ప్రతినిధులు తో విజయవంతం గా జరిగాయి. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని తెలుగు పండిట్, మీడియా కమిటీ సభ్యులు, విజయవాడ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు నిమ్మరాజు చలపతిరావు ను నేడు సంఘ ప్రధాన కార్యదర్శి డాక్టర్ జి.వి.పూర్ణచంద్ సత్కరించారు.హౌఈ సందర్భంగా నిమ్మరాజు మాట్లాడుతూ తెలుగు భాష విశ్వవ్యాప్తికి నిర్విరామంగా తన వంతు కృషి చేస్తానని అన్నారు.

# లేడి యంప్తుల్ కళాశాల ఎన్ ఎస్ ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో స్వామి వివేకానంద జయంతి




**(వి న్యూస్ మచిలీపట్నం):** స్వామి వివేకానంద జన్మదిన సందర్భంగా లేడి యంప్తుల్ కళాశాల ఎన్ ఎస్ ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో యువజన ఉత్సవాలు గురువారం ఘనంగా జరిగాయి. స్వామి వివేకానంద స్ఫూర్తి నేటి యువతకు ఆదర్శప్రాయమని ప్రిన్సిపాల్ ఆనంద్ కుమార్ అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఐయినంపూడి ఆనంద్ కుమార్ ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి లంకిశెట్టి హరిబాబు అధ్యాపకులు,ఎన్. విజయ శ్రీ, మున్నవార్, టి. శ్రీనివాస్. ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

# ప్రతి పంచాయతీకి పంచాయతీ సెక్రటరీ, వీఆర్వోలను పరిపాలనాపరంగా, నియమించాలని, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, మాజీ డిప్యూటీ స్పీకర్, బూరగడ్డ వేదవ్యాస్ డిమాండ్...



**(వి న్యూస్ మచిలీపట్నం):** తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, మాజీ డిప్యూటీ స్పీకర్, బూరగడ్డ వేదవ్యాస్ మచిలీపట్నంలో ఆయన కార్యాలయంలో గురువారం నిర్వహించిన పాత్రికేయుల సమావేశం వివరాలు... పంచాయతీలలో అనేక రకాలైన సమస్యలు ఉన్నాయి, ఏ గ్రామానికి వెళ్లిన పంచాయతీ సెక్రెటరీ లేదని, మా గ్రామానికి విఆర్వో లేదని, నాలుగు గ్రామాలకు కలిపి ఒక పంచాయతీ సెక్రెటరీ ఉంటున్నారని, అతను ఎక్కడ ఉంటాడో ఏ పంచాయతీలో ఉంటాడో ప్రజలకు అర్థం కావడం లేదని, పంచాయతీ సెక్రెటరీ ప్రతి గ్రామంలో ప్రజలకు రోజు అందుబాటులో లేకపోవడం కారణంగా ఎన్నో రకాల సమస్యలు ప్రజలు ఎదుర్కొంటున్నట్లు తమ దృష్టికి ప్రజలు తెచ్చినట్లు బూరగడ్డ వేదవ్యాస్ తెలిపారు.

మూడు, నాలుగు గ్రామాలకు కలిపి ఒక విఆర్ఓ ఇన్చార్జిగా ఉన్నారని, ఆ విఆర్ఓ కూడా ఎక్కడ ఉంటాడో ఏం చేస్తాడు ప్రజలకు తెలియడం లేదు అన్నారు కొంతమంది గ్రామ ప్రజలకు వీఆర్వో, పంచాయతీ సెక్రెటరీ ఎవరో కూడా తెలియని పరిస్థితి ఉంది అన్నారు. వీఆర్వో, పంచాయతీ సెక్రటరీలు రాష్ట్ర ప్రభుత్వ పరిపాలనకు పునాది లాంటి వాళ్ళని, ఆ గ్రామంలో జరిగే విషయాలని కలెక్టర్ దృష్టికి తీసుకు వెళ్లాల్సిన బాధ్యత వీళ్ళపైనే ఉంది అన్నారు. పంచాయతీకి ఒక వీఆర్వో లేకపోతే చాలా ఇబ్బందులు ప్రజలు ఎదుర్కొంటున్నారని వేదవ్యాస్ అన్నారు. పంచాయతీ సెక్రెటరీ ముఖ్యంగా ఆ గ్రామంలో డెవలప్మెంట్ యాక్టివిటీస్ లో పూర్తి బాధ్యత వహిస్తాడని, ప్రతి గ్రామానికి పంచాయతీ సెక్రెటరీ, వీఆర్వో లేని కారణంగా గ్రామాలలో పరిపాలన అస్తవ్యస్తంగా తయారైందని బూరగడ్డ వేదవ్యాస్ మండిపడ్డారు. ప్రభుత్వం చాలా గొప్పగా సచివాలయాలు నిర్మించాం, సిబ్బందిని నియమించాం, వాలంటీర్లను నియమించాం అని చెప్పుకుంటుంది కానీ ప్యానల్ అడ్మినిస్ట్రేషన్ తప్పితే ఒరిజినల్ రియల్ అడ్మినిస్ట్రేషన్ కి సరితూగవు అన్నారు. సచివాలయం పెట్టి నలుగురు, ఐదుగురు సిబ్బందిని పెట్టిన కూడా పంచాయతీ సెక్రెటరీ ఆధ్వర్యంలో డెవలప్మెంట్ యాక్టివిటీస్ జరగవలసిందే అన్నారు. అటువంటిది ఈరోజు ప్రతి గ్రామానికి పంచాయతీ సెక్రెటరీ, వీఆర్వో లేకపోవడం గ్రామీణ వ్యవస్థలో పరిపాలన అస్తవ్యస్తంగా తయారైందని మండిపడ్డారు. ప్రభుత్వం చాలా గొప్పగా గ్రామ సచివాలయాలు నిర్మించాం, సిబ్బందిని నియమించాం, వాలంటీర్లను నియమించాంహౌఅని చెప్పుకుంటుంది తప్ప, ప్యానల్ అడ్మినిస్ట్రేషన్ తప్ప ఒరిజినల్ రియల్ అడ్మినిస్ట్రేషన్ గా ప్రభుత్వం పనిచేయడం లేదు అన్నారు. గత కొన్ని నెలల నుంచి అనేక గ్రామాలలో పర్యటిస్తే ప్రజల సమస్యలేంటి, గ్రామాల సమస్యలు ఏమిటి, ప్రభుత్వ నిర్ణయాల వల్ల ఏ విధంగా నష్టపోతున్నారో నష్టపోయిన ప్రజానీకం ఏ విధంగా లాభపడతారో ప్రజల వద్దకు తిరుగుతూ పలు సమస్యలు తెలుసుకున్నాను అన్నారు. చంద్రబాబు, పవన్ కళ్యాణ్ కలిసి ప్రజా సమస్యలపై పోరాడదాం అంటే వైసీపీ పాలకులకు ఉలుకు ఎందుకు అని ప్రశ్నించారు. ఆ ఇద్దరూ కలవకూడదని పాలకులు జీవో నెంబర్ 2 ఏమైనా తెస్తారేమోనంటూ ఎద్దేవా చేశారు. తమ శాఖల పురోగతి గురించి ఏనాడు మాట్లాడని మంత్రులంతా, చంద్రబాబు, పవన్ కళ్యాణ్ భేటీపై ఇష్టానుసారం వ్యాఖ్యలు చేయడాని తీవ్రంగా ఖండిస్తున్నాము అన్నారు.







# యువత దేశ అభివృద్ధికి పాటుపడాలి : నెహ్రూ యువ కేంద్ర గుంటూరు అధ్వర్యం లో ఘనంగా స్వామి వివేకానంద 160 వ జన్మదినోత్సవాలు



**(వి న్యూస్ గుంటూరు):** దేశ అభివృద్ధిలో యువత పాత్ర ఎంతో కీలకం అని నెహ్రూ యువ కేంద్ర సంఘటన్ ఆంధ్రప్రదేశ్ , యానాం, రాష్ట్ర సంచాలకులు ఏ ఆర్ విజయరావు అని అన్నారు, భారత ప్రభుత్వము కేంద్ర యువజన వ్యవహారాలు , క్రీడా మంత్రిత్వశాఖ నెహ్రూ యువకేంద్ర గుంటూరు , డిపార్ట్మెంట్ అఫ్ యూత్ అఫైర్స్ గుంటూరు సంయుక్త ఆధ్వర్యంలో స్వామి వివేకానంద 160 వ జన్మదినాన్ని పురస్కరించుకొని స్థానిక విజ్ఞాన్స్ నిరులా ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ ఫర్ ఉమన్ లో యువజనోత్సవాలు ఘనంగా ప్రారంభించటం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నెహ్రూ యువ కేంద్ర సంఘటన్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సంచాలకులు ఏ ఆర్ విజయరావు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానమంత్రి కార్యాలయంలో నుంచి వర్చువల్ గా ప్రధాని నరేంద్ర మోదీ స్వామి వివేకానంద 160వ జన్మదినాన్ని పురస్కరించుకొని ఇచ్చిన సందేశాన్ని యువజన సంఘాలు , యువత వీక్షించారు. ఆ కార్యక్రమంలో విజయా రావు మాట్లాడుతూ మన దేశ ప్రధానమంత్రి నరేంద్రమోడీ దేశ యువతను ఉద్దేశించి మాట్లాడిన మాటలను యువత పాటించి దేశ అభివృద్ధికి పాటుపడాలని కోరారు. నెహ్రూ యువ కేంద్రం సఘటన్ దేశంలో యువత ను ప్రోత్సహించడానికి అనేక కార్యక్రమాలను చేపడుతోందని ప్రతి ఒక్క యువత ఈ కార్యక్రమాలలో పాల్గొనాలని అన్నారు. అలాగే హుబ్లీ లో గురువారం నుంచి జరుగుతున్న 26 వ నేషనల్ యూత్ ఫెస్టివల్ కు రాష్ట్రం నుంచి 150 మంది యువతను పంపించడం జరిగింది అని అన్నారు. ఈ కార్యక్రమంలో అతిధిగా పాల్గొన్న గుంటూరు జిల్లా స్టెప్ , యూత్ సర్వీసెస్ సి ఈ ఓ పి వెంకట నారాయణ మాట్లాడుతూ స్వామి వివేకానంద భావాలను యువత అలవర్చుకోవాలని, యువత లో నైపుణ్యతే దేశ అభివృద్ధికి మొదటి అడుగు అని , యువత గ్రామాలలో యువజన సంఘాలు గా ఏర్పడి గ్రామాభివృద్ధికి అవసరమయ్యే కార్యక్రమాలు చేపట్టాలి అని అన్నారు. అలాగే స్వామి వివేకానంద భగవంతుని స్వరూపం అని అలాగే యూత్ ఐకాన్ అని పేర్కొన్నారు స్వామి వివేకానంద జీవిత చరిత్ర యువతకు ఎంతో స్ఫూర్తిదాయకం అని తెలియజేశారు వివేకానంద ఉపన్యాసాలు సందేశాలు యువతకు ఎంతో మార్గదర్శకంగా అని తెలియజేశారు భగవంతుడు ప్రతి వ్యక్తిలో అనంతమైన శక్తిని దాచి ఉంచారని కాబట్టి ప్రతి వ్యక్తి తన శక్తిని గ్రహించాలని తనపై తనకు గొప్ప విశ్వాసం కలిగి ఉండాలని అందరూ కూడా డా తమ శక్తిని సమాజ శ్రేయస్సుకు దేశ అభివృద్ధికి వినియోగించాలని అదే వివేకానంద తెలియజేశారు తెలిపారు అతిధులచే వివిధ భాగాలలో జరిగిన పోటీలలో ప్రతిభ కనపరిచిన యవతకు ప్రశంసా పత్రాలు , షీల్డ్స్ అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో విజ్ఞాన్స్ నిరులా ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ ఫర్ ఉమన్ ప్రిన్సిపాల్ డా.పి రాధికా, ఆసోసియేట్ ప్రొఫెసర్ డా. వి సుజనా, స్టెప్ మేనేజర్ పి రాధికా , నెహ్రూ యువ కేంద్ర గుంటూరు జిల్లా యువజన అధికారి కిరణ్మయి దేవి రెడ్డి, గవర్నమెంట్ ఉమెన్స్ కాలేజీ ఎన్ ఎన్ ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ ఎం సంతోష్ కుమారి ఇతర అతిధులుగా పాల్గొని ప్రసంగించారు

# స్వామి వివేకానంద 160 వ జయంతి వేడుకలు



**(వి న్యూస్ మచిలీపట్నం):** తెలుగుదేశం పార్టీ పోలిట్ బ్యూరో సభ్యులు కొల్లు రవీంద్ర ఆధ్వర్యంలో మచిలీపట్నం నియోజకవర్గ కార్యాలయంలో స్వామి వివేకానంద జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సంద్భంగా కొల్లు రవీంద్ర మాట్లాడుతూ ఇనుప కండరాలు, ఉక్కు నరాలు, వజ్ర సంకల్ప మనసున్న యువత ఈ దేశానికి కావాలి. ఇలాంటి వారు వందమంది ఉన్నా !చాలు, ఈ ప్రపంచాన్నే మార్చేయవచ్చు అని చెప్పిన వివేకానందుని స్ఫూర్తితో" 2013 నుండి 2019 వరకు క్రమం తప్పకుండా యువతను ఉత్తేజ పరిచేందుకు యువ కెరటాలు పేరుతో బీచ్ ఫెస్టివల్స్ జరపటం జరిగింది..ప్రస్తుత ప్రభుత్వం వచ్చి రాగానే ఇటువంటి కార్యక్రమాలు అన్నీ అటక ఎక్కించేసి కేవలం డబ్బులొచ్చే కార్యక్రమాలు లేదా వాళ్ళు టీవీ లో కనిపించే కార్యక్రమాలకి మాత్రమే ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతోంది... యువత నిస్సత్తువ లో మునిగిపోయారు.. అందుకే ఈ సైకో ప్రభుత్వం పోవాలి సైకిల్ ప్రభుత్వం రావాలి. చంద్రబాబు నాయుడు గారు అధికారంలో వుంటే రాష్ట్రం, రాష్ట్ర యువత అభివృద్ధి లో వుంటుంది. ఈ సైకో జగన్ ప్రభుత్వంలో యువత మొత్తం నిస్సత్తువ లో వుంది. ఈ ప్రభుత్వం పై యువత అసంతృప్తితో ఉన్నారు. త్వరలోనే ఈ ప్రభుత్వాన్ని సాగనంపి యువతకు ప్రాధాన్యం ఇచ్చే ప్రభుత్వాన్ని తెచ్చుకుందాం రాష్ట్రాన్ని రక్షించు కుందామని కొల్లు రవీంద్ర పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

Owned by EDITOR and Publisher: PREM NATH THOKALA, 26/152, Buttaipet, Machilipatnam, Krishna Dist.,Printed at Sri Lakshmi Ofset Printer binders, D.no : 32-26-126/13, opp BSNL Bhavan, Chuttagunta, Vijayawada-4. ph:08672 227347.,cell 9848667347 - RNI NO: APTEL/2015/65279